ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI
ఆదివారం, 08 డిసెంబర్ 2024



## ప్రజా పాలన విజయోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా 8 వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ

మిగతా 2లో..

# రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ పోస్ట్ ఖాళీ

- కెసిఆర్ ఆత్మ పరిశీలన చేసుకో
- ఓ గాలి బ్యాచ్ నీ బయటికి వదిలారు
- వారి నోట వద్దు అనే మాట తప్ప ఏది రాదు
- ఏది వద్దంటే రాష్ట్రం ఎలా ముందుకు పోతుంది?
- ఎవరు ఎన్ని చెప్పినా మూసి ప్రక్షాళన చేసి తీరుతాం
- సంక్రాంతి పండగ తర్వాత రైతు భరోసా
- బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడ రుణమాఫీ కాలే
- చేసినట్టు నిరూపిస్తే ఢిల్లీ సాక్షిగా క్షమాపణ చెబుతా
- లేదంటే మోడీ మా అభివృద్ధిని అభినందించండి
- నల్లగొండ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఏడాదిలో ఏనాడైనా కేసీర్ ప్రతిపక్ష నేత పాత్ర పోషించారా? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా కేంద్రంలోని గంధంవారి గూడెం రోడ్డులో రాజీవ్ ప్రాంగణంలో నిర్వహించిన బహిరం సభలో ప్రసంగించారు. తెలంగాణ ఉ ద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిది. ఉ ద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి నల్గొండ వ్యక్తే. నల్గొండలో అడుగుపెట్టినప్పుడల్లా సాయుధ రైతాంగ పోరాటం గుర్తొస్తుంది. నల్గొండలో కృష్ణా జలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారనీ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో నల్గొండ జిల్లా నిర్లక్ష్యానికి గురైంది. ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ నష్టం జరిగిందని ఆరోపించారు. గతంలో ప్రారంభించిన ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయి.

### మా నాయకులు ఓడినా ప్రజల్లో ఉన్నారు.. కెసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం

### 1200 మంది ఆత్మబలిదానం చేసుకున్నది మీ కుటుంబ కోసమేనా?

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నల్లగొండ జిల్లాలో కృష్ణా జలాలను ప్రవహింపజేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి దేశానికే తలమానికంగా తీర్చిదిద్దుతాం. వరి పండిస్తే ఉరేసుకున్నట్టే నని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 8,500 ఐకేపీల ద్వారా రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. 2.70లక్షల ఎకరాల్లో సన్న వడ్లను నల్గొండ జిల్లా రైతులు పండించారు. మూడ్రోజుల్లో రైతులకు ధాన్యం అమ్మిన డబ్బులు చెల్లిస్తున్నాం. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండుగ అని నిరూపించాం అని అన్నారు. కేసీఆర్ ఒక్కటే చెబుతున్నా.. గెలిస్తే అధికారం చలాయిస్తాం.. ఓడిపోతే ఫామ్ హౌస్ కే పరిమితమవుతామనే విధానం సరికాదు. మేమంతా ఎన్నికల్లో ఓడినా, గెలిచినా.. ప్రజల్లోనే ఉన్నాం. మా ఎమ్మెల్యేలను లాక్కున్నా ఎక్కడా వెనకడుగు వేయలేదు. ఏడాది గడుస్తున్నా.. ఎప్పుడైనా

మిగతా 3లో..



## యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రారంభించి జాతికి అంకితం చేసిన

# సీఎం రేవంత్

తెలంగాణ సిగలో మరో మణిహారం చేరింది. విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలువనుంది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది. దేశ విద్యుత్ రంగానికి దేశానికి కలికితురాయిగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపమైంది. రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్లకు జూన్ 26, 2017న కేంద్ర పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది. అదే ఏడాది అక్టోబరు 17న రూ.29 వేల కోట్ల అంచనా వ్యయంతో జెన్ కో నిర్మాణం ప్రారంభించి.. భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఇఎల్)కు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనం కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగాయి.

### 800 మెగావాట్ల విద్యుత్ గ్రిడ్ కు అనుసంధానం

### వచ్చే ఏడాది మిగిలిన యూనిట్ల నిర్మాణం పూర్తి చేసి 4వేల మెగా వాట్ల ఉత్పత్తి ప్రారంభిస్తాం

### నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

2లో



## నకిరేకల్ నియోజకవర్గ ప్రజల 17 ఏళ్ల కలను నిజం చేసిన ప్రజా ప్రభుత్వం..

నార్కట్ పల్లి డిసెంబర్ 7( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉ త్తంకుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, శాసన మండల మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ పార్లమెంటు సభ్యుడు కుందూరు రఘువీరారెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్,



మిగతా 2లో..

## యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రారంభించి జాతికి అంకితం చేసిన

# సీఎం రేవంత్

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ఉన్న



యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటించారు. రెండవ యూనిట్ లోని 8 వందల మెగావాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేసే ప్రక్రియను ప్రారంభించారు. వై టి పి ఎస్ ను జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి దేశంలోనే అతిపెద్దదైన 4,000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్టును ప్రారంభించేందుకు సాయంత్రం 4:20 గంటలకు హెలికాప్టర్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డిలతో కలిసి ప్లాంట్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి కి మిర్యాలగూడ నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక కాన్వాయ్ ద్వారా పైలాన్ వద్దకు చేరుకున్న రేవంత్ రెడ్డి పవర్ ప్లాంటును ప్రారంభించారు. అనంతరం రెండవ యూనిట్ వద్ద కు చేరుకొని విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అనుసంధానం చేసే ప్రక్రియను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. బిహెచ్ఇఎల్,జెన్కో అధికారులతో పనుల పురోగతిపై చర్చించారు. నిర్ణీత సమయానికి మిగిలిన మూడు యూనిట్లు పూర్తిచేసి, విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని ఆదేశించారు. తిరిగి కాన్వాయ్ ద్వారా హెలిప్యాడ్ కు చేరుకొని నల్లగొండ బహిరంగ సభకు వెళ్ళిపోయారు. టిఎస్పిడీసీఎల్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, వై టి పి ఎస్ సి ఈ సమ్మయ్య, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి







రంగారెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ , తదితరులు ఉన్నారు.







### నకిరేకల్ నియోజకవర్గ ప్రజల 17 ఏళ్ల కలను నిజం చేసిన ప్రజా ప్రభుత్వం..

మొదటిపేజీ తరువాయి..

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, నేతి విద్యాసాగర్, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆధ్వర్యంలో ఉదయ సముద్రం ప్రాజెక్టును సీఎంరేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, శ్రీను, (మాజీ) ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కొండపాకని గూడెం తాజా( మాజీ) సర్పంచ్ కొమ్మన బోయిన మల్లేష్ యాదవ్, తిరుగుడు నాగేష్. రవి, చౌడంపల్లి మాజీ ఉప సర్పంచ్, దామర మల్లేష్, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**సాంకేతికలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి**

**జేఎన్టీయూ ప్రొఫెసర్ కేపి సుప్రీతి**

**కోదాడ కిట్స్ లో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు**

కోదాడ టౌన్, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి): విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జేఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్ కేపి సుప్రీతి అన్నారు. శనివారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 20 24 స్నాతకోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సాంకేతిక విద్యలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని సూచించారు. విలువలతో కూడిన విద్యను పొందాలన్నారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ. గ్రామీణ స్థాయి నుండి ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేట్లుగా పట్టాలు పొందడం గర్వకారణం అన్నారు. ఇదే స్ఫూర్తితో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించేందుకే కళాశాలను స్థాపించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ, రామరాజు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి,జనార్ధన్ శివాజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






### ప్రజా పాలన విజయోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..



జూనియర్ కళాశాల ప్రాంగణంలో సాయంత్రం 6.00 గంటలకు తెలంగాణ సంగీత నాటక చైర్మన్ అలేఖ్య పుంజల బృందం చే కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు .దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయని అన్నారు . తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పైన సంగీత, నాటక అకాడమీ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, బృందం అన్ని జిల్లాలో పర్యటించడం జరిగిందని . ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రేపు సాయంత్రం 6 గంటలకు ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందం ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమానికి జిల్లా లోని ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు,పెద్దలు, మీడియా ప్రతినిధులు, అందరు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



### మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి - ఐద్వా సెమినార్ లో వక్తలు

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ): రోజు రోజుకి మహిళలపై పెరుగుతున్న హింసను ప్రభుత్వాలు అరికట్టాలని ఐద్వా నాయకులు కోరారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని పలు వార్డులలో మహిళలతో సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శిపాదూరి గోవర్ధన, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు గాదె పద్మమ్మ లు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ విద్యార్థినులు, మహిళలు, వృద్ధులపై అత్యాచారాలు హింస ఎక్కువ అవుతుందన్నారు .చట్టాలను కట్టుదిట్టంగా అమలుచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత బస్ పథకాన్ని స్వాగతిస్తున్నామని కానీ మహిళలు ఇబ్బంది పడకుండా బస్సుల సంఖ్య పెంచాలన్నారు. మహిళా భరోసా 2500 కల్పించాల న్నారు .ఈ కార్యక్రమంలో నేరెళ్ల సరిత, ఎన్ జానకమ్మ, కీర్తి, ఆకేశ్వరీ,అచ్చమ్మ, షేక్ అనీఫా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

ఆదివారం, 08 డిసెంబర్ 2024

## ముఖ్యమంత్రి కప్ క్రీడలు ప్రారంభించిన ఎంపిడిఓ బాణాల శ్రీనివాస్

మఠంపల్లి డిసెంబర్ 7 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలంలోని బిల్యా నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో ముఖ్యమంత్రి కప్ క్రీడలు శనివారం ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో



మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని,సీఎం కప్ లో స్టేట్ స్థాయి వరకు వెళ్లి మండలానికి మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం రాము,పంచాయతీ కార్యదర్శి వై.ప్రవీణ్ కుమార్,పిడిఎం నరేష్,గ్రామ పెద్దలు బానోతు రాముడు,భోజ్జా,ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని భువనగిరిలో ఆటోల బంద్

భువనగిరి,డిసెంబర్ 7(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసి పిలుపు,మేరకు జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లాలో



తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్,జేఏసి జిల్లా అధ్యక్షుడు కొమ్ము జగదీష్ బాబు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో,జై భీమ్ ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు వెల్వెర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు,గూడా నర్సింగరావు,బస్టాండ్అధ్యక్షులు యాట మధుజై భీమ్ స్వర్ణగిరి,అధ్యక్షులునిజాం, కార్యవర్గ సభ్యులు పోకల దశరథ,ఎండి మోసిన్ కన్నా గోపే శ్రీను,ఎండి సిద్దిక్ పాశం రాజు,జాంగిర్,బాసాని నవీన్,పొట్ట నరేష్,తాటి కాయల శివశంకర్ నవీన్ శ్యామ్ కొంగల అశోక్ చామల రఘుపతి,బండారి సుమన్ ప్రవీణ్,ఎండి సాదిక్ డ్రైవర్లు బంద్ లో పాల్గొన్నారు. సంపూర్ణ మద్దతు తెలిపారు.

## మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి - ఐద్వా సెమినార్ లో వక్తలు

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ):

రోజు రోజుకి మహిళలపై పెరుగుతున్న హింసను ప్రభుత్వాలు అరికట్టాలని ఐద్వా నాయకులు కోరారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని పలు వార్డులలో మహిళలతో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శిపాదూరి గోవర్ధన, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు గాదె పద్మమ్మ లు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ విద్యార్థినులు, మహిళలు, వృద్ధులపై అత్యాచారాలు హింస ఎక్కువ అవుతుందన్నారు .చట్టాలను కట్టుదిట్టంగా అమలుచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత బస్ పథకాన్ని స్వాగతిస్తున్నామని కానీ మహిళలు ఇబ్బంది పడకుండా బస్సుల సంఖ్య పెంచాలన్నారు. మహిళా భరోసా 2500 కల్పించాల న్నారు .ఈ కార్యక్రమంలో నేరెళ్ల సరిత, ఎన్ జానకమ్మ, కీర్తి, ఆకేశ్వరీ,అచ్చమ్మ, షేక్ అనీఫా, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ పోస్ట్ కాళీ



మొదటిపేజీ తరువాయి..

ప్రతిపక్షనేత పాత్ర పోషించారా? గెలిస్తే ఉప్పొంగిపోవడం.. ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదు. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తాం. సన్నాలనే రేషన్,



మధ్యాహ్న భోజనానికి వినియోగిస్తాం. మూసీ వద్దని అడ్డంపడే వాళ్లకు ఘోరీ కట్టే శక్తి మీకుంది. మూసీ ప్రక్షాళన చేయాలా? వద్దా? నల్గొండ జిల్లా ప్రజలు ఆలోచించాలనీ అన్నారు. ఎవరు అడొచ్చిన మూసీ ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతాం అని రేవంత్ రెడ్డి అన్నారు. కెసిఆర్ ప్రజలకు కష్టం వస్తే మాట్లాడేది పోయి ఓ గాలి బ్యాచ్ ని రోడ్ల మీదకి వదిలారు. రాష్ట్రానికి ఏది చేస్తామన్న వారు అడ్డుకుంటున్నారు. గ్రూప్1, 4 పరీక్షలు పెట్టనివ్వరు, డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు చేయమంటారు. అలాంటప్పుడు రాష్ట్రం ఎలా ముందుకు వెళ్తుందో తెలంగాణ సమాజం ఆలోచించుకోవాలన్నారు. ఇది క్షేమమా.. మంచిదేనా అని ప్రశ్నించారు. ఆనాడు తెలంగాణ ఉద్యమం జరిగింది ఉద్యోగాలు, ఉపాధి కోసమే అని పేర్కొన్నారు. 1200 మంది ఆత్మబలిదానం చేసుకున్నది నాలుగు కోట్ల ప్రజల కోసమని, భవిష్యత్తు తరాలకు ఉద్యోగాలు రావాలని ఆత్మ బలిదానం చేసుకుంటే రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబంలోనే ముఖ్యమంత్రి, మంత్రులు, రాజ్యసభ సభ్యులు పదవులు వచ్చాయని విమర్శించారు. ఈ విషయాన్ని కెసిఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. గుజరాత్ లో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 11 సంవత్సరాలు ప్రధానమంత్రిగా గా ఉన్న మోడీ, రాష్ట్రంలో కానీ బిజెపి పాలిత ప్రాంతాలలో ఎక్కడైనా ఒక్క సంవత్సరంలో 50వేల ఉద్యోగాలను ఇచ్చినట్టు నిరూపిస్తే, ఏడాది పాలనలో రైతు రుణమాఫీ చేసినట్లు నిరూపించినా ఢిల్లీ సాక్షిగా క్షమాపణ చెబుతా, లేదంటే నా లెక్క అప్పగిస్తా మీ పార్టీ నాయకులు, మీరు తెలంగాణ రాష్ట్రాన్ని అభినందించాలన్నారు. నడ్డాను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ లాగా మారవద్దని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రెస్ మీట్ కాగితాలను పట్టుకెళ్ళి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ లు నకలు కొడుతున్నారని ఆరోపించారు. దొంగల వైపు పోకుండా మంచి వైపు నడవాలని అన్నారు. రాష్ట్రంలో రైతు రుణాలను మాఫీ చేసి రైతు రుణాలను తీర్చుకున్నాం. మా గ్యారంటీల గుర్చి మాట్లాడే అర్హత మీకు ఉందా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉచిత కరెంటు ఇచ్చింది వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ మేనని, ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్ దే అన్నారు. విద్యార్థులకు 40 శాతం ఫుడ్, కాస్మెటిక్ చార్జీలను పెంచామన్నారు. హోంగార్డులు, పోలీసులు రాష్ట్రంలో స్వేచ్ఛాయుతంగా పనిచేస్తున్నారని అన్నారు. మేము చేసే పనులే చెబుతాం. చేయను పనిని చెప్పమని అన్నారు. 1650 కోట్ల మిగులు ఆదాయం ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్ చేతుల్లో పెడితే 7 లక్షల కోట్ల అప్పును ఇచ్చారని విమర్శించారు. కెసిఆర్ చేసిన అప్పుకు ప్రతినెల అసలు, మిత్తి కలిపి 6,500 కోట్లను కడుతున్నామని, సంవత్సర కాలంలో 66000 వేల కోట్ల రూపాయలను అప్పుగా కట్టామని తెలిపారు. సంవత్సర కాలంలో 70 లక్షల కోట్లను రైతుల కోసం ఖర్చు పెడితే కేసీఆర్ చేసిన అప్పుకు 65 వేల కోట్లను కట్టినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి పండగ తర్వాత రైతు భరోసా ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా సాక్షిగా తప్పుడు ప్రచారాలను చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మవద్దు అన్నారు. గతంలో రైతు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి చేశామని, ఇప్పుడు కూడా మాట ఇస్తున్న సంక్రాంతి పండుగ తర్వాత రైతు ఖాతాలో నేరుగా రైతు భరోసా జమవుతుందని అన్నారు. రైతులు సన్నధాన్యాన్ని



పండించాలని మద్దతు ధరతోపాటు పాటు 500 రూపాయల బోనస్ ను అదనంగా ఇస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు పండించిన సన్నధాన్యంతో తెలంగాణ బిడ్డల ఆకలి తీరుస్తామని తెలిపారు. మూసి ప్రక్షాళన చేస్తానంటే బిఆర్ఎస్ అడ్డుకుంటుంది, ప్రక్షాళన చేయాలా వద్దా ప్రజలే నిర్ణయం తీసుకోవాలని, ప్రాజెక్టు కట్టే బాధ్యత నాది, అడ్డొచ్చిన వారిని చూసుకునే బాధ్యత జిల్లా ప్రజలదేనని అన్నారు. నిజాంకు గోరి కట్టిన చరిత్ర నల్లగొండ ప్రజలకు ఉందని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, ఐ అండ్ పి ఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ లో సిబ్బందిని రెగ్యులర్ చేయాలి :గుడిపాటి కోటయ్య

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ):

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్లో పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులు ఎం ఆర్ సి సిబ్బందిని రెగ్యులర్ చేయాలని పి ఆర్ టి యు జిల్లా సీనియర్ నాయకుడు గుడిపాటి కోటయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు మిర్యాలగూడ ఏమ్మార్సీ లో చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ఎస్ ఎస్ ఎ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును రెగ్యులర్ చేయాలని, ఆరోగ్యశ్రీని వర్తింపజేయాలని, ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. గత 12 సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో జీవనం గడుపుతున్నారని, హైకోర్టు ఉత్తర్వు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. మిర్యాలగూడ అర్బన్ అధ్యక్షులు రాంరెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి అనేక విధాలుగా కృషి చేస్తున్న ఎస్ ఎస్ ఎ సిబ్బంది ని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రెగ్యులైజ్ చేసి వారికి మినిమం టైం స్కేల్ ను వర్తింప చేయాలని కోరుతూ, తమ రాష్ట్ర సంఘం తో మాట్లాడి సమస్య పరిస్కారంలో సంఘము పూర్తి మద్దతు ఇచ్చుటకు తమ వంతు కృషి చేస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర,మండల కార్యవర్గ సభ్యులు నాగలత, అభిబా, అలీ, అంజయ్య, సురేందర్, సి ఆర్ పి లు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రజా పాలన కళా యాత్ర

## తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆటపాట

అడ్డగూడూర్ డిసెంబర్7( ప్రజా జ్యోతి)
ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులచే ప్రజా పాలన కళాయాత్ర



చేపట్టడం జరిగింది ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లాలో అడ్డగూడూరు మండల జానకీపురం ధర్మారం లక్ష్మిదేవికాలువ చిన్నపడిశాల చౌల్లరామారం గ్రామాలల్లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం తమ ఆటపాటలతో గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జానకిపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నానుబోతు సమ్మయ్య యూత్ నాయకులు మెుర్రి శ్రీనివాస్ వార్డ్ మెంబర్ అంబటి సమ్మయ్య అంబటి రామచంద్ర మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులు,మాపల్లె శంకర్ బోనాల నరేందర్,రాచకొండ రంగన్న మైసొల్ల సురేష్గుండెల లింగస్వామి పాశం రాములు యాటసంధ్య, , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామన్నపేటలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

రామన్నపేట డిసెంబర్ ఏడు ప్రజా జ్యోతిహా
హౌరామన్నపేట మండల కేంద్రంలో శనివారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు సివిల్ పోలీసులు కవాతును నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుండి సుభాష్ సెంటర్ పాత బస్టాండ్ మీదుగా కవాతు కొనసాగింది .కవాతు ద్వారా ప్రజల్లో



మనోధైర్యం కల్పించడం జరుగుతుందని డిప్యూటీ కమాండెంట్ వినోద్ గోపి తెలిపారు .ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ ఎన్ వెంకటేశ్వర్లుహౌఆర్ ఏ ఎఫ్ ఇన్స్పెక్టర్లు పూజారి రాజు ఎస్ఐ పి .మల్లయ్య పాల్గొన్నారు.

## శారాజీపేట లో ప్రారంభమైన సిఎం కప్ క్రీడలు

ఆలేరు, డిసెంబర్07(ప్రజా జ్యోతి): చీఫ్ మినిస్టర్ కప్ 2024లో భాగంగా ఆలేరు మండలం శారాజీపేట గ్రామపంచాయతీ పరిధిలో కబడ్డీ, వాలీబాల్, కోకో క్రీడలను శారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాజు క్రీడాకారుల పరిచయం చేసుకొని ప్రారంభించారు. రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభను కనబరిచి యాదాద్రి భువనగిరి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి సాయిలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కారోబార్ సోమయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గోశాలపై దాడి చేసిన దుండగులను అరెస్ట్ చేయాలని బిజెపి, బిఆరెస్, భజరంగ్ దళ్ నాయకుల ధర్నా

## తహశీల్దార్ కి వినతిపత్రం అందజేత

ఆలేరు డిసెంబర్ 07(ప్రజా జ్యోతి): ఆలేరు పట్టణం బహదూర్ పేట గ్రామంలోని శ్రీ సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బిజెపి,బిఆర్ఎస్,బజరంగ్ దళ్,ఆధ్వర్యంలో ఆలేరు తహశీల్దార్ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోశాలపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించి గోవులను రక్షించాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన జెసిబి ని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా దునగలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు అమ్మ లాంటి గోవు ను రక్షించాలని కోరారు. అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కందుల శంకర్, కళ్లెం రాజు , శివకృష్ణ సందీప్, దయ్యాల సంపత్ పత్తి వెంకటేష్, జట్ట బాల నర్సయ్య, వట్టిపల్లి మొగిలి మల్లయ్య, వస్పరి స్వామి, సందీప్,సంఫీు మైసయ్య, వస్పర్ నరసయ్య, రాయపురం శ్రీనివాస్, పుప్పాల బీరప్ప,పుప్ప రమేష్, జంగా సురేష్, మల్లేష్, చెక్క శేఖర్, చెక్క భాస్కర్, లక్కాకుల రమేష్, లక్కాకుల శ్రీరామ్ ఉన్నారు




# సమగ్ర శిక్ష ఉద్యోగుల కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలి

కోదాడ టౌన్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి):
అభియాన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం కోదాడ ఎమ్మార్సీ





కార్యాలయం ఎదుట రెండవ రోజు శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యో గులు మాట్లాడుతూ ఉ ద్యోగు లను రెగ్యులర్ చేసి పే స్కేల్ ఇవ్వాలన్నారు.ఉద్యోగ విరమణ కింద రూ.25 లక్షలు ఇవ్వాలని, జీవిత బీమా 20 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని, పి టి ఐ లకు 12 నెలల వేతన ఇవ్వాలని, ఎస్ ఎస్ ఎ ఉద్యోగులందరికీ రీ ఎంగేజ్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా విద్యాశాఖ అధికారికి నిరవధిక సమ్మె నోటీసులు ఇచ్చి 15 రోజులు పూర్తయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ నుండి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేనందున అన్ని జిల్లా కేంద్రాలలో శాంతియుత నిరసన దీక్ష చేపడుతామని అని తెలిపారు. ఈ రిలేలో జిల్లా కమిటీ బాధ్యులు ఎం ఐ సి శ్రీనివాసరావు, సి ఆర్ పి శంకరాచారి, సీతారాం, పి టి ఐ లు సురేష్, రమేష్, సావిత్ర, సైదులు, మమత, సుజాత, శ్రీదేవి, తయారు, ఐ ఈ ఆర్ పి లు కృష్ణకుమారి,హిమాలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి.

నాగారం డిసెంబర్ 7 ప్రజా జ్యోతి.
సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నాగారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట శనివారం ఎస్ఎస్ ఏ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు మండలంలోని పి ఆర్ టి యు, టి పి టి ఎఫ్, యు టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు హాజరై మద్దతు తెలిపారు. అనంతరం ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు గత 18 ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్నారని, వారి శ్రమను గుర్తించి ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు మినిమం టైమ్ స్కేల్ ను వర్తింపజేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవితభీమా 10 లక్షలు, ఆరోగ్యభీమా 5 లక్షల సౌకర్యం, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. సమగ్ర శిక్షాలోని పిటిఐలకు 12 నెలల వేతనం ఇవ్వాలి. మ-రణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు కె.చక్రధర్, మండల అధ్యక్షుడు వి.మల్లయ్య, యుటిఎఫ్ మండలాధ్యక్షుడు



బి.మహేష్, సంఘాల నాయకులు శ్రీనివాస్, రాందాస్, బ్రహ్మం, వెంకన్న, రావు, ఎస్ఎస్ఏ మండల అధ్యక్షుడు స్వామి గౌడ్, హరి ప్రసాద్, శీరీన్, సరిత, వెంకటేశ్వర్లు, లతా తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ స్కూల్ ను మునగాలలో ఏర్పాటు చేయాలి

మునగాల డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి):
కేంద్ర ప్రభుత్వం సూర్యాపేట జిల్లాకు మంజూరు చేసిన నవోదయ స్కూల్ ను మునగాల మండలంలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక సేవ కార్యకర్త సైదులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నీ కోరారు. గతంలోమునగాల మండలానికి మంజూరైన గురుకుల పాఠశాలను అప్పట్లో ఉన్న అధికారులు మునగాల మండలంలో పాఠశాల నిర్మించడానికి ప్రభుత్వ భూమి లేదని చెప్పడంతో మునగాల మండలానికి మంజూరైన గురుకుల పాఠశాల పులిచింతల ఆవాస గ్రామమైన దొరకుంట గ్రామపంచాయతీ పరిధిలోని నెమలిపురి లో నిరుపయోగంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల నేషనల్ హైవే పై ఉన్న ద్వారకుంట గ్రామం




నుంచి సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గురుకుల పాఠశాలకు వెళ్లాల్సిన తల్లిదండ్రులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం పాఠశాలకు దారి కూడా గుంతల మయంతో ఉండి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు అనేకంగా జరిగాయన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం నూతనంగా సూర్యాపేట జిల్లాకు మంజూరు చేసిన నవోదయ స్కూల్ ను మునగాల మండలంలో ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రజాజ్యోతి



## రాష్ట్ర కబడ్డీ క్రీడలకు బయలుదేరిన జిల్లా కబడ్డీ జట్టు

ఆలేరు, డిసెంబర్07(ప్రజాజ్యోతి): డిసెంబర్ 1వ తేదీన ఆలేరులో యాదాద్రి భువనగిరి జిల్లా కబద్దు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికల్లో జిల్లా జట్టుకు సెలెక్ట్ అయిన మహిళల జట్టు డిసెంబర్7



నుండి10 వరకు హైదరాబాదులోని లాల్ బహుదూర్ స్టేడియంలో జరుగు రాష్ట్ర కబడ్డీ క్రీడా పోటీలలో పాల్గొంటున్నట్లు జిల్లా కబడ్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి, వ్యాయమ ఉపాధ్యాయుడు పూల నాగయ్య విలేకరులకు తెలిపారు.జిల్లా జట్టుకు ఎంపిక అయిన క్రీడాకారులను ఆలేరు జెడ్పి బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఉపాధ్యాయ రాష్ట్ర నాయకులు మంద సోమరాజు,కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి గంధమాల కుమార్, సహాయ కార్యదర్శి చిన్నం విజయ్, పూల చంద్రకుమార్,అనిల్ శ్రావణ్,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని జట్టుకు వీడ్కోలు తెలిపారు.

## పెంబర్తి లో కాల్వను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు, డిసెంబర్07(ప్రజా జ్యోతి):
జనగామ జిల్లా పెంబర్తి ప్రాంతంలోనికాల్వలను, చెరువును ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించి పరిశీలించారు.ఆలేరు మండలంలోని





శారాజిపేట,టంగుటూరు,మందనపల్లి, తూర్పుగుడెం, గ్రామాలకు చెరువులు నింపేందుకు జలయజ్ఞం లో భాగంగా కాల్వను సందర్శించి నీటిని నింపేందుకు కాల్వలను సందర్శించినట్లు తెలిపారు. సంబంధించిన అధికారులతో క్షేత్రస్థాయిలో కాల్వలకు సంబంధించిన చిత్రపటాన్ని పరిశీలించారు.మరో 10రోజులలో మూడు గ్రామలతో పాటు పలు గ్రామాల చెరువులు నీండి అలుగుపారెలా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్శనలో ఆలేరు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక

చౌటుప్పల్ డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ




ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లో ఉపాధి హామీ పథకం పనులపై విచారణ జరిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ జి. సురేష్ కుమార్, ఎంపిడిఓ సందీప్ కుమార్,, డీవీవో ఉపేందర్ రెడ్డి, అంబుడ్స్ మెన్ వీరమల్లు , ఏఎస్ఎస్టి డివివో ఆదిత్య , ఎస్ఆర్పి గంగరాజు , ఏపీవో ఈశ్వరయ్య, ఈసీ రమాదేవి , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ ముఖ్యమంత్రికి జూలకంటి వినతి

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ): నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని శనివారం దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విన్స్ పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పట్టణంలోని మధ్యలో ఉన్న రాంనగర్ లో వేల టన్నుల చెత్త, వ్యర్దాలు అక్కడ వేయడం తోపాటు చెత్తను కాల్చడం వల్ల కాలుష్యం విషవాయు-ంవులు పీల్చి ప్రజలు అనారోగ్యాల పాలౌతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంపై ఎన్నిసార్లు అధికారులకు వివరించినపట్టించుకోవడంలేదని ఆరోపించారు.ఎన్నికల ముందు సాగర్ ఎడమకాల పై లిఫ్ట్ ఇరిగేషన్లు ప్రాజెక్టులో అంతర్భాగంగా ప్రభుత్వమే నడుపుతుందని హామీ ఇచ్చారని ఇప్పుడు అధికారంలో ఉండడం వల్ల లిఫ్టులను మరమ్మతులు చేసి ప్రభుత్వం నిర్వహణ చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. లిఫ్టను ను పూర్తిస్థాయిలో ఆధునికరించేందుకు నిధులు కేటాయించాలన్నారు. లిఫ్టుల నిర్వహణకు ఆపరేటర్లను సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో భూములు కోల్పోయిన రైతులు అందరికీ ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు దామర చర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లు యుద్ద ప్రాతిపదికను పూర్తి చేయాలన్నారు. సి ఎస్ ఎస్ ఆర్ కింద వైటిపిఎస్ పరిసర గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు . అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించాలని, పెండింగ్లో ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. దామరచర్ల మండలంలో పాత రైల్వే స్టేషన్ ను పునర్ధరించి ప్రజల ఇబ్బందులు తొలగించాలన్నారు.



మండలంలో అన్ని లింకు రోడ్లను మరమ్మతు చేపట్టి బీటీ రోడ్లు వేయాలన్నారు.పోడు భూమి సాగు చేసుకున్న రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, వినోద్ నాయక్, నాయకులు పాపా నాయక్, ఎర్రనాయక్, బైరం దయానంద్ తదితరులు ఉన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని ఆలింగనం చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని బ్రాహ్మణ ఎల్లంల





ప్రాజెక్టు, యాదాద్రి పవర్ ప్లాంట్, నల్లగొండలో మెడికల్ కళాశాల భవనం తో పాటు పలు ప్రాజెక్టులను ప్రారంభోత్సవం చేయడానికి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వగ్రామమైన బ్రాహ్మణ వెల్లంలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ దిగగానే రాజగోపాల్ రెడ్డి సీఎం దగ్గరకు వెళ్లి శాలువాతో సన్మానించారు. పూల బొకేను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆలింగనము చేసుకొని హత్తుకున్నారు. అనంతరం జరిగిన ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో సైతం రేవంత్ రెడ్డి పక్కనే నిలబడి విజయోత్సవాన్ని





పంచుకున్నారు. అందుకు చిహ్నంగా చేతిని చూపించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిని పట్టుకొని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు చేతులను పైకెత్తి ఐక్యతను చాటారు. ప్రాజెక్టు వద్ద ఆశాంతం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీఎం వెంటనే నిలిచి అందరిని ఆకట్టుకున్నారు. నల్లగొండలో జరిగిన బహిరంగ సభ కోసం మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ,పెద్ద ఎత్తున తరలి వెళ్లి పాల్గొన్నారు.

## సాయి ని అభినందించిన ఎమ్మెల్యే పద్మావతి

మునగాల డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి): మునగాల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన తక్కెళ్లపాటి సాయిని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి అభినందనలు తెలుపుతూ, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణ, గ్రంథాలయ జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల జానకి రెడ్డి,ఎలక నరేందర్ రెడ్డి, మండల శ్రీనివాస్ (ఆర్.ఎం.పి), బరాకతి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సామెల్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాసర్ల శ్రీనివాస్, సోమపంగు గోపి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదివారం, 08 డిసెంబర్ 2024

## అక్విడేషన్ ప్రక్రియను వెంటనే చేపట్టాలి

కోదాడ టౌన్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి):
సూర్యాపేటజిల్లా జిల్లావ్యాప్తంగా పలు దినపత్రికల్లో ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాలో కొనసాగుతూ ప్రజలకి ప్రభుత్వానికి వారధిలా నిలుస్తూ సమాచారాన్ని అందిస్తున్న జర్నలిస్టుల యొక్క హక్కుల పై సమాచారాన్నిఅందిస్తున్న జర్నలిస్టుల నూతన అక్రిడేషన్ల జారీ ప్రక్రియను



వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు పత్రిక విలేకరి గడ్డం అంజి స్థానిక ఆర్డీవో సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు , ఈ సందర్భంగా గడ్డం అంజి మాట్లాడుతూ 2024 అక్టోబర్ నెలలో చేపట్టవలసిన నూతన అక్రిడేషన్ జారీ ప్రక్రియను ఇప్పటివరకు కాలయాపన చేస్తూ మిగత జర్నలిస్టులను ఇబ్బంది పెట్టటం సమంజసం కాదనీ వారు అన్నారు ఇట్టి విషయం పై దృష్టి పెట్టి వెంటనే నూతన అక్రిడేషన్ల జారీ ప్రక్రియను చేపట్టాలని కోదాడజర్నలిస్ట్అసోసియేషన్స్ తరపున కోదాడ ఆర్డిఓ వినతిపత్రం అందజేయడం జరిగిందనీ వారు తెలియజేశారు , ఈ కార్యక్రమంలో టీఎస్ జేఏ సూర్యాపేట జిల్లా సీనియర్ నాయకులు బాణాల అబ్రహం మరియుతదితరులుపాల్గొన్నారు .

## ఆర్పిల కు గౌరవ వేతనం అందజేయాలి

**-ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఆర్పిలు**

హుజూర్ నగర్ డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు



సమ భావన సంఘ మహిళలకు బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేయడంలో పలు విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆర్పిలకు గౌరవ వేతనాలు అందించాలని పట్టణ మెప్మా ఆధ్వర్యంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి హుజూర్ నగర్ లోనీ వారి నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేతనాల మంజూరుకు తన కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీల సంఘం అధ్యక్షురాలు చిట్యాల ఆదిలక్ష్మి ఉపాధ్యక్షురాలు రాయల లక్ష్మి, కార్యదర్శి కంచర్ల రమణ,సహాయ కార్యదర్శి పి. నాగమణి కోశాధికారి పి. సునీత, ఇందిరాల నాగమణి,ఇందిరాల నళిని,మెప్మా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో చోరీ... పంచలోహ విగ్రహాలు శఠగోపం ఎత్తుకుపోయిన దొంగలు

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణ శివారులోని సాగర్ రోడ్ లో ఉన్న శివాలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. రూరల్ ఎస్సై పి. లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆలయ తాళాలు పలగొట్టిన దుండగులు స్వామి వారి ఉత్సవ మూర్తులైన మూడు



పంచలోహ విగ్రహాలు, శఠగోపం ఎత్తుకెళ్లారని పూజారి వీరభద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చోరీకి గురైన వస్తువుల విలువ సుమారు 60 వేలు ఉంటుందని అన్నారు. సంఘటన స్థలాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆధారాలు సేకరించారు.

# హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ

మునగాల డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి):–
ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శనివారం మండల కేంద్రంలోని స్థానిక బిసి బాలుర వసతి గృహాన్ని వారు సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో వారుమాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖద్వారా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల భోజనానికి ఉచితంగా అందించే బియ్యం నాణ్యతగా లేకపోవడం వల్లనే రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల విద్యార్థులు విషతుల్య ఆహారంతో అనారోగ్యానికి గురవుతున్నారని గత ప్రభుత్వం నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తే నేటి ప్రభుత్వం మాత్రం పురుగులు పట్టిన రాళ్లు మెరిగెలు ఉన్నటువంటి నకిలీ రేషన్ బియ్యాన్ని అందించడం వల్లనే ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు ప్రమాదాల బారిన పడి అనారోగ్యంతో హాస్పిటల్ లో పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ



వసతి గృహ మరియు గురుకుల పాఠశాలవిద్యార్థులకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పలువురు బిసి యువజన సంఘం నాయకులు పొనుగోటి రంగా, మహేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవముగా క్రీస్తు జన్మదిన సాంస్కృతిక జాతర మహోత్సవ వేడుకలు.

నాగారం డిసెంబర్ 7 ప్రజా జ్యోతి.
మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలోని సిఎస్ఐ మిషన్ ఎంపవర్



మెంట్ సెంటర్ నందు శనివారం వైభవంగా క్రీస్తు జన్మదిన సాంస్కృతిక జాతర మహోత్సవ%శీ% వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరిగినవి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరీంనగర్ అధ్యక్ష మండల బిషప్ ది రేట్ రేవ డా ప్రో పే కే రూబెన్ మార్క్ మరియు ప్రిస్కిల్లా పరిమళా రూబేన్ మార్క్ లకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన వివిధ గ్రామాల పాస్టర్స్ యువకులు మహిళలు సంఘ సభ్యులు కోలాటాలతో ఘనస్వాగతం పలికినారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ క్రీస్తు జన్మదిన ప్రాముఖ్యతను వివరిస్తూ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్,లే సెక్రటరీ జాకోబ్ ,గ్రూప్ చైర్మన్ ఏజిసిసి అమృత రావు,రేవ పురుషోత్తం,స్థానిక సంఘ కాపరి జయరాజ్, గ్రూప్ సెక్రటరీ కడారి సోమయ్య, గ్రూప్ యూత్ సెక్రటరీ చింతపల్లి విజయ్ ,పాస్ట్రేట్ సెక్రెటరీ జక్కుల రాజు, ట్రెజరర్ ముదిగొండ లాజర్ ,స్థానిక సంఘ పెద్దలు కరుణ యూత్ సభ్యులు. వివిధ గ్రామాల నుండి వచ్చిన యూత్ సభ్యులు సంఘ సభ్యులు మరియు స్థానిక గ్రామ యూత్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు

## మేము సైతం సేవ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్ బహుకరణ

ఆలేరు, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి): సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు టెక్నికల్ విద్యపై అవగాహన కల్పించడంలో భాగంగా ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్ బహుకరిస్తున్నట్లు మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శనివారం ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆ సేవా సంస్థ అధ్యక్షుడు కొండ్రాజ్ వెంకటేశ్వర రాజు మాట్లాడుతూ తమ సంస్థ నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు, అనాధ పిల్లలకు, వృద్ధులకు, నిరుపేద కుటుంబాలకు, వికలాంగులకు సంబంధించి తమ దృష్టికి తెస్తే సాధ్యమైనంత వరకు తమ సేవా సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, కులమాతాలకతీతంగా మండలంలోని అన్ని గ్రామాలకు, అన్ని వర్గాల ప్రజలకు మానవసేవే మాధవ సేవ అను నినాదంతో తమ సంస్థకు చెందిన 21 మంది సభ్యులు కలిసి సేవా కార్యక్రమంలో నిమగ్నమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ఉపాధ్యక్షుడు నరసింహులు, ప్రధాన కార్యదర్శి తుంగ కుమార్, కోశాధికారి చిక్క శ్రావణ్ కుమార్, సభ్యులు పేరపు శ్రీశైలం, కందాడి ప్రకాష్ రెడ్డి, మాలోత్ శ్రీను నాయక్, బండి శ్రీనివాస్, గల్మ రాజిరెడ్డి, జూకంటి రమేష్, కంతి మధు, అంగడి ఆంజనేయులు, గొట్టం




విజేందర్ రెడ్డి, స్కూలు ప్రధానోపాధ్యాయుడు వేణు, ఉపాధ్యాయులు, స్కూలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా బీసీ చైర్మన్ ను కలిసిన గౌడ కులస్తులు

ఆలేరు, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):
బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను ఆలేరు మండలానికి చెందిన గౌడ కులస్తులు మర్యాదపూర్వకంగా కలిసి గౌడ కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలు, స్థితిగతులు వివరించి వినతి పత్రం అందజేశారు. శనివారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ డి ఎస్ ఎస్ భవన్లు చైర్మన్ కలిసినవారు పెండింగ్లో ఉన్న ఎక్సిగ్రేషియా విడుదల మెడికల్ బోర్డు ఎత్తివేయాలని, 50 సంవత్సరాలు దాటిన గీత కార్మికులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ట్యాంక్ బండి పై పాపన్న విగ్రహం నెలకొల్పాలని, జిల్లాలో నీర కేంద్రాలు విస్తరింప చేయాలని, నీరా కేఫ్ లో గౌడ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, గీత కార్పొరేషన్ ఏర్పాటు, కార్పొరేషన్ ద్వారా గౌడ కులస్తులకు రుణాలు మంజూరు చేయాలని, కోకాపేటలో గౌడ ఆత్మ గౌరవ భవనం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి విన్నతులను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడు బత్తిని మురాహరి గౌడ్, మహిళా కార్యదర్శి పచ్చిమాడ్ల మానస గౌడు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బైరి మహేందర్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి మహేష్ గౌడ్, నాయకులు దూడల బాగయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# మంచి కంటి జనార్ధన్ మృతి పార్టీకి తీరనిలోటు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకుడు అకాల మృతి కాంగ్రెస్ పార్టీకి



తీరని లోటు అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మంచి కంటి జనార్ధన్ పార్ధివ దేహంపై చలమల్ల కృష్ణారెడ్డి, చల్లమల్ల నరసింహారెడ్డి సోదరులు పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చల్లమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా మంచి కంటి జనార్ధన్ ఉండేవారన్నారు. ఆయన సర్పంచిగా, ఎంపీపీగా ఎన్నో సేవలు అందించాలని గుర్తు చేశారు. నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పనిచేశాడన్నారు. ఆయన మృతి పార్టీకి లోటు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు మంచికంటి జనార్ధన్

## సిపిఐ మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం దిగవంగత మాజీ ఎంపీపీ మంచి కంటి జనార్ధన్ ప్రజా నాయకుడని మునుగోడు మాజీ ఎమ్మెల్యేలు, సిపిఐ నాయకులు పళ్ళ వెంకట్రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు లు అన్నారు. శనివారం మరణించిన మంచి కంటి జనార్ధన్ భౌతిక కాయానికి పూలమాలలతో నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. నిరంతరం ప్రజల నాయకుడిగా కొనసాగిన మంచికంటి జనార్ధన్ మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు ఉజ్జిని రత్నాకర్ రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చునగొని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కళాకారుడు దొంతగాని సత్యనారాయణ కు ఘన సన్మానం

హుజూర్ నగర్, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ రంగస్థల సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ ను శనివారం పాన్ ఇండియా సాంస్కృతి సంస్థ అద్దంకి రాజావారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాన్ని అందించారు. విజయవాడ హోటల్ ఐలాపురం కన్వెన్షన్ హాల్ నందు పాన్



ఇండియా సాంస్కృతి సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ సామాజికవేత్తల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాకారులను, సమాజసేవ కార్యకర్తలను, డాక్టర్లను, కార్మికులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగస్థలం దొంతగాని కళాబృందం ప్రదర్శించిన అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ప్రదర్శనను తిలకించిన ఆహుతులందరూ కళాకారులను ప్రశంసించారు. నృత్య ప్రదర్శనలు ప్రదర్శించిన కళాకారులు సిహెచ్ నాగయ్య, దొంతగాని మణిదీప్, దాసరి సుకన్య, బీరవోలు అఖిల, డాన్స్ మాస్టర్ వీరబాబులను శాలువాతో సత్కరించారు.

# బీసీల కోసం కేంద్రం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలంటూ మంత్రి బండి సంజయ్ కు వినతి

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ): బీసీల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో న్యూ ఢిల్లీలోని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని అయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని కానీ మెజార్టీగా ఉన్న బీసీలకు ఎందుకు ఏర్పాటు చేయటం లేదని ప్రశ్నించారు. ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు తోనే బిసి కులాల సాంఘీక,ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు.జనవరి 2025 లో జరిగే జనగణనలో బీసీ కులగణను చేయాలని కోరారు.కులగణనతోనే కులాల యొక్కసామాజిక,ఆర్థిక, రాజకీయ పరిస్థితులు తెలుస్థాయన్నారు .ఆయన వెంట బీసీ యువజన సంఘం నాయకులు ఈడిగ శ్రీనివాస్ ఉన్నారు.



# విద్యుత్ షాక్ తో మరణించిన కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

ఆలేరు, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి): ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డుకు చెందిన ముక్క రాజు రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్ తో మరణించగా గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక



సాయం అందక రాజు కుటుంబ సభ్యులు పడుతున్న ఆవేదనను తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రూ5 లక్షల రూపాయల చెక్కును రాజు కుటుంబ సభ్యులకి అందజేశారు. శనివారం రాజ కుటుంబ సభ్యులను కలిసిన ఆలేరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం ఏ అజాజ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కంటెస్టెడ్ కాసుల భాస్కర్, నాయకులు కట్టే కొమ్ముల సాగర్ రెడ్డి, ఒకటవ వార్డు కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, నీలం వెంకటస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం, మల్లెపు ఉప్పలయ్య, జూకంటి సంపత్, కర్ణాకర్ రెడ్డి, పిక్క శ్రీనివాస్, దశరథ, కుళ్ళ నరసింహులు, నవీన్, నితిన్ తదితరులున్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

తుంగతుర్తి, డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి): తెలంగాణ వ్యాప్తంగా ఏడు నవోదయ పాఠశాలలు మంజూరు చేయడమే కాకుండా సూర్యాపేట జిల్లాకు నవోదయ పాఠశాలను మంజూరు చేసిన



సందర్భంగా భారతీయ జనతా పార్టీ తుంగతుర్తి మండల కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో శనివారం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ. గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గత కేంద్ర ప్రభుత్వాలు ఒక్క నవోదయ పాఠశాల మంజూరు చేయలేదని ఎద్దేవ చేశారు.కానీ నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవ తీసుకొని కేంద్రీయ నవోదయ పాఠశాలల్ని తెలంగాణలో నెలకొల్పడం సంతోషదాయకమని అన్నారు.జిల్లాకు మంజూరు అయినటువంటి నవోదయ పాఠశాలను వెనుకబడినటువంటి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్, మాజీ ఎంపీటీసీ ఉప్పుల లింగయ్య, మాజీ సర్పంచ్ అంబటి రమేష్ , రఫీక్, ఎల్లబోయిన బిక్షం, కత్తుల నరేష్, నాగరాజు, సాయికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈవో కార్యాలయంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల శాంతియుత నిరసన దీక్ష

చిలుకూరు డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని కోరుతూ రాష్ట్ర సంఘంపిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం శాంతియుత దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను రెగ్యూలర్ చేసే వరకు- పే స్కేల్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తేజ, స్పందన, విజయనిర్మల కవిత, శ్రీధర్ ఝాన్సీరాణి, స్వరూప, కృష్ణ, శోభన్ సుమలత, నరసింహారావు రాద, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి



# లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

కోదాడ టౌన్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి): జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నిర్వహించే కోదాడ కోర్టులలో నిర్వహించే లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి , మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కే. సురేష్ కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్ వున్న కేసులలో కక్షిదారులు రాజీ పడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. లోక్ అదాలత్ నిర్వహణ పై శనివారం కోదాడ కోర్టులో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు అధ్యక్షతన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్



పై కక్షిదారులకు న్యాయవాదులు, పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు. రాజీ పడతగిన కేసులలో ఇరు వర్గాలు రాజీ పడి తమ కాలాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవకడమే కాక, వివాదాలు లేకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. భవ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఏపీ పీ లు సిలివేరు వెంకటేశ్వర్లు, కల్యాణి, సీనియర్ న్యాయవాదులు సాధు శరత్ బాబు, తాటి మురళీ, నాళం రాజన్న, మందా వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వరరావు, హేమలత, కోదండపాణి, దొడ్డ శ్రీధర్, జూనియర్ న్యాయవాదులు శరత్ కుమార్ , ఆవుల మల్లికార్జున్, పెద్దబ్బాయి, ఎస్ ఐ లు రంజిత్ రెడ్డి, అనిల్ రెడ్డి, ఏ ఎస్ ఐ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీసీఐ నిర్ణయానికి యూసుఫ్ పఠాన్ మద్దతు

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) వచ్చే ఏడాది ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును పాకిస్తాన్‌కు పంపకూడదన్న నిర్ణయానికి మాజీ ఆల్‌రౌండర్ యూసుఫ్ పఠాన్ పూర్తి మద్దతు తెలిపారు. యూసుఫ్, భారత్‌ను 2011 ప్రపంచకప్, 2007 టీ20 ప్రపంచకప్ విజయాల్లో



కీలక పాత్ర పోషించిన ఆటగాడు, ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ బీసీసీఐ ఆటగాళ్ల భద్రతను ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యంగా చూసుకుంటుందని కొనియాడాడు. "బీసీసీఐ ఎల్లప్పుడూ ఆటగాళ్ల భద్రతను, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుంటుంది. కాబట్టి బోర్డు తీసుకున్న ఏ నిర్ణయం అయినా ఈ రెండు అంశాలకే అనుగుణంగా ఉంటుంది," అని యూసుఫ్తో అన్నారు. ఇదిలా ఉండగా, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మెత్తం టోర్నమెంట్‌ను పాకిస్తాన్‌లో నిర్వహించాలన్న దృఢసంకల్పంతో ఉన్నది. కానీ తాజా పరిణామాలు ఈ నిర్ణయంపై కొంత మార్పు తెచ్చే అవకాశాలు చూపుతున్నాయి. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ , పీసీబీ 2027 వరకు జరిగే టోర్నమెంట్లలో హైబ్రిడ్ మోడల్‌ను అనుసరించేందుకు సూత్రప్రాయంగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు నివేదికలు వెలువడినాయి. ఈ హైబ్రిడ్ మోడల్ ప్రకారం, రెండు దేశాలు తటస్థ వేదికపై తమ ఆటలను ఆడే అవకాశం ఉంటుంది. కానీ 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అధికారిక హోస్ట్ అయిన ఈ విషయంలో ఇప్పటివరకు బహిరంగ వ్యాఖ్యానాలు చేయలేదు. 2024-27 కమర్షియల్ సైకిల్ లో, పాకిస్తాన్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమివ్వనుంది. తరువాత, మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భారత్‌లో జరుగనుంది, పురుషుల టీ20 ప్రపంచకప్ 2026లో భారత్-శ్రీలంక దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ వ్యవహారం దుబాయ్‌లో జరిగిన బోర్డు సమావేశాల్లో చర్చించబడినట్లు తెలిసింది. చర్చలు ఇంకా కొనసాగుతుండటంతో, ఛాంపియన్స్ ట్రోఫీపై తుదినిర్ణయం త్వరలో తీసుకోబడే అవకాశముంది.

# శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం

## అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం కుటుంబ సమేతంగా ఆవును,దూడను సమర్పించారు అర్చకులు వారిచేత గోపూజ చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక





శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.

7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. దేవాలయంలోని శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీశైలం వీసంశెట్టి గారు స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పాలకుర్తి %మీూా% మామిడాల యశస్విని రెడ్డి ఆమెతోపాటు నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే శంకర్ వెలమ కులస్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## ఎమ్మెల్యే శంకర్ ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

## ఎమ్మెల్యే శంకర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన వెలమ కులస్తులు

కోదాడ టౌన్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి):




వెలమ కులస్తులను తీవ్ర అసభ్య పదజాలంతో దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పలువురు వెలమ కుల అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. శనివారం కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల వెలమ సంఘ నాయకులు పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీగా తరలి వెళ్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, తీగల కరుణాకర్ లు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సంఘ వ్యతిరేక మాటలతో రెచ్చగొట్టే ధోరణితో సమాజంలో కక్షలు పెంచే విధంగా ఎమ్మెల్యే మాట్లాడడం సరైనది కాదన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను వెలమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే వెలమ కులస్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మునుముందు ఇటువంటి వ్యాఖ్యలు ఎవరు చేయకుండా ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తీగల కరుణాకర్ రావు, ఉపాధ్యక్షులు గుండపనేని కొండలరావు, గౌరవ అధ్యక్షులు రౌతు వెంకటేశ్వరరావు, కోశాధికారి నేలవెల్లి శ్రీనివాసరావు, సభ్యులు అమరనేని శేషగిరిరావు,గుండపునేని నాగేశ్వరరావు, పందిళ్లపల్లి పుల్లారావు, కాచవరపు కృష్ణారావు, గుండపనేని వేణుగోపాలరావు, వేనేపల్లి సత్యనారాయణ, గుండపునేని ప్రభాకర్ రావు, వేనేపల్లి చిన వెంకటేశ్వరరావు, పులిగండ్ల పాపారావు, శ్రీనివాసరావు, తీగల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

